|| ధర్మో రక్షతి రక్షితః ||

# లహరి

( ఆధ్యాత్మిక-సామాజక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

Spot Speed NEWS

సంచిక : 556 | సంపుట : 11 | శనివారం 25 జూలై 2026 | పేజీలు : 4 | వెల : ₹ 5/-

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో వైభవంగా జ్యేష్టాభిషేకం ప్రారంభం



తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జ్యేష్టాభిషిక మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఆషాఢ మాసంలో శ్రీ గోవిందరాజస్వామివారికి జ్యేష్టాభిషేకం నిర్వహించడం ఆలయ సంప్రదాయంగా కొనసాగుతోంది.

ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నిత్యకైంకర్యలు నిర్వహించారు.

ఉదయం 8 గంటల నుంచి శతకలశ స్నపనం, మహాశాంతి హోమం శాస్త్రోక్తంగా చేపట్టారు.

అనంతరం ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీటితో విశేష అభిషేకం చేసి, అనంతరం స్వామివారి కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కవచాధివాసం చేశారు.

సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు తిరుచిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనం ఇవ్వనున్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ నారాయణ చౌదరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ధనంజయులు, ఆలయ అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పంచాంగం

**25 జూలై 2026**
**శనివారం**

**సంవత్సరం :** శ్రీ పరాభవ నామ సంవత్సరం

**అయనం & ఋతువు :** దక్షిణాయనం, గ్రీష్మ ఋతువు

**మాసం :** ఆషాఢ మాసం (శుక్ల పక్షం)

**సూర్యోదయం :** 05:56 AM

**సూర్యాస్తమయం :** 06:48 PM

### తిథి - నక్షత్రం

**తిథి :** శుక్ల పక్ష ఏకాదశి
ఉదయం 11:34 వరకు,
తదుపరి శుక్ల పక్ష ద్వాదశి

**నక్షత్రం :** జ్యేష్ఠ నక్షత్రం
ఉదయం 04:36 నుండి
తదుపరి రోజు ఉదయం 07:34 వరకు

**యోగం :** బ్రహ్మ యోగం
సా. 09:08 వరకు

**కరణం :** విష్టి ఉదయం 11:34 వరకు,
తదుపరి బావ

### అశుభ సమయాలు

**రాహుకాలం :** 09:09 AM – 10:45 AM

**యమగండం :** 02:22 PM – 03:59 PM

**దుర్ముహూర్తం :**
08:31 AM – 09:22 AM
12:48 PM – 01:39 PM

### శుభ సమయాలు

**అభిజిత్ ముహూర్తం :**
11:56 AM – 12:48 PM

**అమృత కాలం :**
04:56 PM – 06:44 PM

గమనిక : పండుగులు, శుభకార్యాలు నిర్వహించే ముందు స్థానిక పంచాంగాన్ని సంప్రదించండి.

## రెండోసారి గర్భధారణ సమయంలో మహిళలకు ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. ఏం చేయాలి..?



గర్భధారణ ప్రతి మహిళకు ప్రత్యేకమైన అనుభవమే. అయితే రెండోసారి గర్భం దాల్చినప్పుడు శరీరంలో కొన్ని మార్పులు మొదటి గర్భధారణతో పోలిస్తే భిన్నంగా కనిపించే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. బేబీ బంప్ త్వరగా కనిపించడం, శిశువు కదలికలను ముందుగానే గుర్తించడం, అలసట ఎక్కువగా అనిపించడం వంటి మార్పులు సాధారణంగా కనిపిస్తాయి. అయితే ప్రతి గర్భధారణ ఒకేలా ఉండదని, ప్రతి మహిళలో అనుభవాలు వేరుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

- మొదటి గర్భధారణ, ప్రసవం తర్వాత శరీరం ఇప్పటికే అనేక శారీరక మార్పులను అనుభవించి ఉంటుంది.
- అందువల్ల రెండో గర్భధారణలో కొన్ని లక్షణాలు త్వరగా కనిపిస్తాయి లేదా మరింత స్పష్టంగా అనిపిస్తాయి.
- గత గర్భధారణ అనుభవం కారణంగా శరీరం కొత్త మార్పులకు వేగంగా స్పందించే అవకాశం ఉంటుంది.

## కాకి – నక్క



ఒకరోజు ఒక కాకికి ఆహారంగా రొట్టె ముక్క దొరికింది. దానిని నోట కరుచుకుని ఒక చెట్టు కొమ్మపై కూర్చుంది. అదే సమయంలో అక్కడికి ఒక తెలివైన నక్క వచ్చింది. కాకి నోటిలో ఉన్న రొట్టెను చూసి, దానిని ఎలా దక్కించుకోవాలా అని ఆలోచించింది.
నక్క కాకిని పొగడ్తలతో ముంచెత్తుతూ,
"కాకమ్మా! నువ్వెంత అందంగా ఉన్నావో! నీ గొంతు కూడా చాలా మధురంగా ఉంటుందని విన్నాను. ఒక పాట పాడి వినిపిస్తావా?" అని అడిగింది.
ఆ పొగడ్తలు విని కాకి ఎంతో గర్వపడింది. తన గొంతును చూపించాలని భావించి నోరు తెరిచి "కా... కా..." అని అరిచింది. వెంటనే నోటిలో ఉన్న రొట్టె ముక్క కింద పడిపోయింది.
అది కోసం ఎదురు చూస్తున్న నక్క వెంటనే రొట్టెను తీసుకుని పారిపోతూ, "పొగడ్తలు విన్న వెంటనే నమ్మకూడదు. తెలివిగా ఆలోచించాలి!" అని చెప్పింది.
అప్పుడు కాకి తన తప్పు తెలుసుకుని చాలా బాధపడింది.

**నీతి:** పొగడ్తలకు లొంగకూడదు. ఎవరి మాటలనైనా గుడ్డిగా నమ్మకుండా, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

టి మీడియా
(తెలుగు డిజిటల్)
www.tmedia.net.in
/TmediaNetIn
info@tmedia.net.in